క్లుప్తంగా

శ్రీ గజ్జలమ్మదేవికి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించారు. గురుస్వామి జక్కని గజేందర్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, అర్చన, పల్లకి సేవ చేశారు. మహారాష్ట్రలోని నాందేడ్, బోకర్, ధర్మాబాద్, శివుని, ఇస్లాపూర్, అప్పారావుపేట్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. తులాభారంతోపాటు చిన్నారుల తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

భైంసాలో భారీగా బందోబస్తు



నిర్మల్ చౌరస్తాలో మోహరించిన సిబ్బంది

భైంసాటౌన్: పట్టణంలో ఆదివారం భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్ ఆదేశాల మేరకు ప్రధాన కూడళ్లతోపాటు సున్నిత ప్రాంతాలు, అభ్యర్థుల నివాస ప్రాంతాల వద్ద బందోబస్తు నిర్వహించారు. ముధోల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఎస్ఎఫ్ బలగాలతోపాటు స్థానిక పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

ఫలితాలపై రైతుల చర్చ



కుంటాలలో చర్చించుకుంటున్న రైతులు

కుంటాల: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. ఏయే పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి.. అధికారంలోకి వచ్చిన పార్టీ ఏం చేస్తే బాగుంటుందో కుంటాల మండల కేంద్రంలోని ఓ హోటల్‌లో రైతులు ఇలా చర్చించుకున్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు

బీజేపీ నాయకుల సంబురాలు



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో సంబరాలు చేసుకుంటున్న నేతలు

లక్ష్మణచాంద: నిర్మల్ ఎమ్మెల్యేగా మహేశ్వర్‌రెడ్డి విజయం సాధించడంపై బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. గత నెల 30 జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో నాయకులు బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో అశోక్, రాకేశ్, రాజు, అజయ్, విజయ్, సాయన్న, రమణ, నితీశ్, మహేశ్, శ్రీనివాస్, సందీప్, నాగేష్, వెంకటేశ్, రమణ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ ఎమ్మెల్యేగా మహేశ్వర్‌రెడ్డి విజయం సాధించడంపై బీజేపీ నాయకులు లక్ష్మణచాంద మండలంలోని చామన్‌పెల్లిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మార వెంకట్‌రెడ్డి, న్యాయవాది కొమ్మోజి రమణ, ప్రశాంత్‌రెడ్డి, అరటి శ్రీనివాస్, చిన్న మల్లేశ్, మహేశ్, సాగర్‌రెడ్డి, సాయన్న, రమేశ్, ప్రగత్ తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: ముధోల్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి పవార్ రామారావుపటేల్ విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని గ్రామాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.

సారంగపూర్: నిర్మల్ ఎమ్మెల్యేగా మహేశ్వర్‌రెడ్డి విజయం సాధించడంపై మండలంలోని జామ్, ధని, సారంగాపూర్, ఆలూరు తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కొందరు నాయకులు తమ వాహనాలకు బీజేపీ జెండాలు కట్టి నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో దేవన్న, నరేశ్, పోతన్న, మహేందర్, ఆర్వి రమణ, వాసాల అశోక్, శంకర్, తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: ముధోల్ ఎమ్మెల్యేగా పవార్ రామారావు పటేల్ విజయం సాధించడంపై మండలంలోని రాయపూర్‌కాండ్లీ, ధర్మోర, పంచగుడి, లోకేశ్వరం, పుస్పూర్, రాజూరా, మన్మద్, లోకేశ్వరం, పిప్రి, వట్టోలి తదితర గ్రామాల్లో బీజేపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కార్యకర్తలు ప్రధాన వీధుల గుండా ర్యాలీలు నిర్వహించి ప్రధాన కూడళ్ల వద్ద బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుమన్‌కుమార్, రమేశ్, జయసాగర్, జీవన్, భాస్కర్, సాయన్న, మహేందర్‌రెడ్డి, రాజశేఖర్, గంగాధర్, భూమన్న, శ్రీనివాస్‌రావు, సంజీవ్‌రెడ్డి, సాహేందర్, అనిల్ ఉన్నారు.

తానూరు: ఎమ్మెల్యేగా రామారావ్ పటేల్ గెలుపొందడంపై ఆదివారం మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు.

కుంటాల: మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచిపెట్టి, టపాసులు కాల్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్, మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, మాజీ ఎంపీపీ రమణారావు, పిప్పేర వెంగళరావు, వైస్ ఎంపీపీ మానిక నవీన్, సర్పంచ్ చంద్రకాంత్ పటేల్, ఎంపీటీసీలు కట్ట రవి, సుధాకర్, కళ్యాణ్ గజేందర్, సత్తయ్య, వెంకట్రావు, ప్యాదరి భూమన్న పాల్గొన్నారు. నిర్మల్ నుంచి వస్తున్న రామారావ్ పటేల్‌కు కల్లూర్‌లో స్వాగతం పలికారు.

సోన్: నిర్మల్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంపై బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ శ్రేణులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. డీజేలతో నృత్యం చేస్తూ వీధుల గుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

భైంసాటౌన్: ముధోల్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి పవార్ రామారావు పటేల్ విజయం సాధించడంపై పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు. ఆదివారం ఫలితాలు వెలువడిన వెంటనే టపాసులు కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు తినిపించుకున్నారు. ఎస్ఎస్ కాటన్‌లోని రామారావుపటేల్ నివాసం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. జిల్లాకేంద్రంలోని కౌంటింగ్ కేంద్రం నుంచి రామారావుపటేల్ భైంసాకు చేరుకోగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు.

మామడ: మండలంలోని పొన్కల్, కొరిటికల్, కమల్‌కోట్, మామడ తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించారు. కార్యకర్తలు బాణసంచా కాల్చి.. మిఠాయిలు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

భైంసా: ముధోల్ ఎమ్మెల్యేగా పవార్ రామారావుపటేల్ విజయం నేపథ్యంలో బాసరలో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.



భైంసారూరల్: తిమ్మాపూర్‌లో కార్యకర్తలు..



సోన్: గాంధీనగర్‌లో విజయోత్సవ ర్యాలీలో..



సారంగపూర్: జామ్‌లో బీజేపీ సంబురాలు



కుంటాలలో బీజేపీ శ్రేణుల సంబురాలు..



తానూరులో సంబరాల్లో పాల్గొన్న కార్యకర్తలు



మామడ: పొన్కల్‌లో సంబరాలు



లోకేశ్వరంలో బీజేపీ కార్యకర్తల విజయానందం



లక్ష్మణచాంద మండలం చామన్‌పెల్లిలో..



బాసరలో..

మొక్కు తీర్చుకున్న నాయకులు



న్యూలోలంలో పోచమ్మ ఆలయంలో నాయకులు

దిలావర్‌పూర్: మండల కేంద్రంతోపాటు గుండంపల్లి, న్యూలోలం, కాల్వ, సిర్గాపూర్, బన్సపల్లి తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. న్యూలోలం గ్రామంలో మందమల్లేశ్ పోచమ్మ ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. దిలావర్‌పూర్‌లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు శైలేశ్వర్, స్థానిక ఎంపీటీసీ గంగవ్వ ముత్యంరెడ్డి, సర్పంచ్ జంగం వీరేశ్‌కుమార్.. గుండంపల్లిలో సర్పంచ్ తక్కల సంగీత రమణారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఇందులో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కౌంటింగ్ 'స్టేటస్'.!

- ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు వాట్సాప్‌లో పోస్టు

భైంసాటౌన్: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం రాజకీయ పార్టీల నాయకుల తోపాటు సామాన్యులూ ఆసక్తిగా ఎదురుచూశారు. జిల్లాకేంద్రంలోని కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఆఖరి రౌండ్ వరకు వచ్చిన ఎన్నికల ఫలితాలను తమ ఫోన్లలో వాట్సాప్ వేదికగా ఇతరులతో పంచుకునేందుకు ఉత్సాహం కనబరిచారు. ఎవరి వాట్సాప్ స్టేటస్ చూసినా ఎన్నికల ఫలితాల అంకెలే కనిపించాయి. దీంతో కౌంటింగ్‌కు రాలేని వారు సైతం ఎప్పటికప్పుడు ఎన్నికల ఫలితాలు తెలుసుకోగలిగారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు ఆయా పార్టీలకు రౌండ్ల వారీగా వచ్చిన ఫలితాలు ప్రకటించగానే, తమ వాట్సాప్ స్టేటస్‌లలో పోస్ట్ చేస్తూ సమాచారం చేరవేయడంలో ముందుండేందుకు ప్రయత్నించడం కనిపించింది.

మీడియాకు నిర్బంధం



జిల్లా కేంద్రంలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు పాత్రికేయులను నిర్బంధించి మీడియా సెంటర్‌కే పరిమితం చేశారు. దీంతో వారు పోలీసుల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి స్పందించి డీపీఆర్వోతో ఓట్ల లెక్కింపు సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పాత్రికేయులు శాంతించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



కడెం: కొండుకూర్‌లో నాయకుల నృత్యం



పెంబి: మందపల్లిలో నాయకుల నినాదాలు

కడెం: ఖానాపూర్ ఎమ్మెల్యేగా వెడ్మ బొజ్జు గెలుపొందడంతో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు మండలకేంద్రంతోపాటు కన్నాపూర్, కొండుకూర్, పాండ్వపూర్ తదితర గ్రామాల్లో సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ప్రధాన వీధులగుండా ర్యాలీలు తీశారు.

పెంబి: బొజ్జు విజయం సాధించడంపై మండల కేంద్రంతోపాటు మందపల్లి, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు స్వప్నీల్‌రెడ్డి, అశోక్‌రావు, రమేశ్, రాజన్న, శంకర్, మధు, రమేశ్ ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంతోపాటు మండలంలోని మున్యాల, రేవోజీపేట, బుట్టాపూర్, గొడిసీర్యాల, బూత్కూర్, పేర్కపల్లె, ఆకొండపేట గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. దశరథ్, నాగన్న, రాజన్న, రాజేందర్, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

కుంటాల: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కుంటాలలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. మలిదశ ఉద్యమ కారుడు శ్రీకాంతాచారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జుట్టు లక్ష్మణ్, కర్ర బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఎమ్మెల్యేగా వెడ్మ బొజ్జు విజయం సాధించడంపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఖానాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి జగన్నాథ్‌రావు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, జహీర్ హైమద్ తదితరులున్నారు.



ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కుంటాలలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కానరాని 'పల్లెవెలుగు'

- ఆర్టీసీ బస్సుల్లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు
- విద్యార్థులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు



బెల్‌తరోడా చెక్‌పోస్ట్ వద్ద వేచిచూస్తున్న ప్రయాణికులు

తానూరు: గ్రామీణ ప్రాంతాలకు రోడ్లున్నా.. ఆదాయం రావడం లేదనే సాకుతో ఆర్టీసీ అధికారులు తానూరు మండలంలోని పలు గ్రామాలకు బస్సులు నడపడం లేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు, పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పలువురు ఉన్నత చదువులకు దూరమవుతుండగా.. మరికొందరు చార్జీలు అధికంగా వసూలు చేస్తున్నా ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, పాలకులు స్పందించి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించి సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

మండలంలో..

తానూరు మండలంలో 31 పంచాయతీల పరిధిలో 36 గ్రామాలున్నాయి. కేవలం 11 పంచాయతీలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉంది. మిగతా 20 పంచాయతీలకు బస్సు సౌకర్యం లేదు. మండలంలోని ఎల్వత్, తొండాల, ఉమ్రి(కే), బెంబర, బామ్ని, దాగాం, మసల్గా, కల్యాణి, నంద్‌గాం, హిప్నెల్లితండా, ఖర్బాలా, వాడవన గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నా.. ఆర్టీసీ అధికారులు బస్సులు నడిపించడం లేదు.

ప్రైవేటు వాహనాలే దిక్కు..

మండలంలోని మారుమూల గ్రామాలకు బస్సులు నడకపోవడంతో విద్యార్థులకు ప్రైవేటు వాహనాలే దిక్కవుతున్నాయి. నిరుపేదలు కాలినడకన మూడు కిలోమీటర్లు వెళ్లి అక్కడి నుంచి ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. విద్యార్థులు వాహనాల్లో పరిమితికి మించి వెళ్లడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో పరిమితికి మించి ప్రైవేటు వాహనాల్లో వెళ్లి ప్రమాదాలు జరిగిన ఘటనలున్నాయి.

సౌకర్యాల మాట ఉత్తదే..

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు ఏటా బడిబాట నిర్వహిస్తున్న ప్రభుత్వం.. మారుమూల గ్రామాలకు మాత్రం బస్సులు నడిపించడం లేదు. దీంతో తమ గ్రామం నుంచి పాఠశాలకు వెళ్లాలంటే ప్రతి విద్యార్థికి నెలకు రూ.600 వరకు ఖర్చు చేస్తున్నారు. కొందరు ప్రైవేటు వాహనాలకు అధిక చార్జీలు చెల్లించలేక ఇళ్లకే పరిమితులై నిరక్షరాస్యులుగా మారుతున్నారు. విద్యార్థులను పాఠశాలకు ఎందుకు పంపడం లేదని ప్రశ్నిస్తే తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేక పంపడం లేదని తల్లిదండ్రులు సమాధానమిస్తున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

సమస్య పరిష్కరించాలి..

ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు. మండలంలో రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తే సమస్య పరిష్కారమవుతుందని వారు పేర్కొంటున్నారు.



ప్రమాదకరంగా వెళ్తున్న జౌలా(బి) విద్యార్థులు



కాలినడకన వెళ్తున్న ఉమ్రి(కే) గ్రామ విద్యార్థులు

రోడ్డున్నా బస్సు రాదు



మా గ్రామానికి రోడ్డు ఉన్నా.. బస్సు రావడం లేదు. దీంతో నిత్యం రెండు కిలోమీటర్లు నడిచి బోరిగాం పాఠశాలకు వెళ్తున్నాం. నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లి ఇంటికి రావడంతో అలసిపోతున్నాం. అధికారులు స్పందించి మా గామానికి బస్సు ఏర్పాటు చేయాలి.

– రాణి, ఎనిమిదో తరగతి, ఉమ్రి(కే)

నడవాల్సిందే..



గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు రావడం లేదు. మండల కేంద్రానికి వెళ్లాలంటే నాలుగు కిలోమీటర్లు నడవాల్సిందే. గతంలో బస్సు సౌకర్యం ఉండేది. తర్వాత ఆదాయం రావడం లేదని ఆర్టీసీ సిబ్బంది బస్సు నిలిపేశారు. దీంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం. మళ్లీ మా గ్రామానికి బస్సును నడిపించాలి.

– పోతన్న, ఝరి(బి), గ్రామస్తుడు

బందోబస్తుగా 'కౌంటింగ్'



కౌంటింగ్ కేంద్రం బయట పోలీసుల బందోబస్తు

జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మల్, ముధోల్, ఖానాపూర్, నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు మూడంచెల భద్రత వ్యవస్థను దాటుకొని వెళ్లాల్సి వచ్చింది. భారీ గేట్లు ఏర్పాటు చేసిన పోలీసులు.. ఉద్యోగులను సైతం తమ పాసులను చూపించిన తర్వాతే లోనికి అనుమతించారు. అభ్యర్థులను సైతం పాసు లేకుండా లోనికి అనుమతించలేదు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



కేంద్రం వద్ద ఎస్పీ ప్రవీణ్‌కుమార్



కౌంటింగ్ కేంద్రంలో కలెక్టర్, అబ్జర్వర్



కౌంటింగ్ కేంద్రం వద్ద బీఎస్ఎఫ్ జవాన్లు



పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

అయ్యప్ప మహా పడిపూజ



అభిషేకం చేస్తున్న గురుస్వామి గజేందర్

కుంటాల: మండలంలోని కల్లూర్ వాసవి కళాశాలలో ఆదివారం కనుల పండువగా అయ్యప్ప మహా పడిపూజను శ్రీ గురుమంచి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి కుమారస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం దీక్షాపరులు భజన గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో గురుస్వాములు జక్కని గజేందర్, మంత్రి సాయినాథ్, కడార్ల హరిప్రసాద్, సిర్మూర్ రాజేశ్వర్, రాజేందర్‌రెడ్డి, నటరాజ్, కళాశాల చైర్మన్లు లోలం శ్యాంసుందర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.